శ్రీ సుబ్రహ్మణ్యాష్టకమ్ - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ సుబ్రహ్మణ్య అష్టకమ్ - భావార్థముతో.

01. హే స్వామినాథ కరుణాకర దీనబంధో,
శ్రీపార్వతీశ ముఖపంకజ పద్మబంధో।
శ్రీశాది దేవగణ పూజిత పాదపద్మ,
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్॥

దేవతలలో శ్రేష్టుడు, దయాళుడు, దీనులకు బంధువు, కమలమువంటి ముఖముగల పార్వతీదేవి పుత్రుడు, సకల దేవతలు మరియు శ్రీమహావిష్ణువుచే పూజింపబడిన పాదపద్మములు కల వల్లీనాథా! మాకు చేయూత నిమ్ము.

02. దేవాది దేవనుత దేవ గణాధినాథ,
దేవేంద్రవంద్య మృదు పంకజ మంజుపాద।
దేవర్షి నారదమునీంద్ర సుగీతకీర్తే,
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్॥

దేవాదిదేవుని పుత్రుడు, సకల దేవతలకు అధిపతి, దేవేంద్రునిచే అర్చించబడిన కోమల పదకమలములు కలవాడు, నారదాది మునులచే కీర్తింపబడు వల్లీనాథా! మాకు చేయూత నిమ్ము.

03. నిత్యాన్నదాన నిరతాఖిల రోగహారిన్,
తస్మాత్ప్రదాన పరిపూరిత భక్తకామ।
శృత్యాగమ ప్రణవ వాచ్య నిజస్వరూప,
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్॥

నిత్యం అన్నదానం చేయువాడవు, సకల వ్యాధులను నిర్మూలించువాడవు, భాగ్యాలను చేకూర్చి భక్తుల కోర్కెలను తీర్చువాడవు, వేదాలలో వివరించబడిన ప్రణవాకారము నిజస్వరూపముగా కల్గిన వల్లీనాథా! మాకు చేయూత నిమ్ము.

04. క్రౌంచాసురేంద్ర పరిఖండన శక్తిశూల,
పాశాది శస్త్ర పరిమండిత దివ్యపాణే।
శ్రీకుండలీశ ధృత(ధర) తుండ శిఖీంద్రవాహ,
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్॥

ఓ పర్వతశ్రేష్ఠా! శక్తి, శూల, ధనుర్బాణాలు పవిత్ర హస్తములందు ధరించినవాడా! కర్ణకుండలములు ధరించి వేగవంతమైన నెమలి వాహనముగా కలిగిన వల్లీనాథా! మాకు చేయూత నిమ్ము.

05. దేవాదిదేవ రథమండల మధ్య వేద్య,
దేవేంద్ర పీఠనగరం దృఢచాపహస్తమ్
శూరం నిహత్య సురకోటిభిరీడ్యమాన,
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్॥

ఓ దేవాదిదేవా! రథముల సమూహము మధ్యలో రథాన్ని నడుపువాడా! దేవేంద్రుని కష్టాలను నివారించువాడా! తీక్షణమైన బాణములు సంధించువాడా! సురవధ గావించి సకల దేవతలచే కీర్తించబడు వల్లీనాథా! మాకు చేయూత నిమ్ము.

06. హా(హీ)రాదిరత్న మణియుక్త కిరీటహార,
కేయూర కుండల లసత్కవచాభిరామ।
హే వీర తారక జయాఽమర బృందవంధ్య,
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్॥

వజ్రవైడూర్యములతో పొదగబడిన కిరీటము, హారములు ధరించువాడా! భుజకీర్తులు, కర్ణకుండలములు, కవచము ధరించువాడా! తారకాసురుని సంహరించిన ధీరుడా! దేవతలచే పూజించబడు వల్లీనాథా! మాకు చేయూత నిమ్ము.

07. పంచాక్షరాది మనుమంత్రిత గాంగతోయైః,
పంచామృతైః ప్రముది తేంద్రముఖైర్మునీంద్రైః।
పట్టాభిషిక్త హరియుక్త పరాసనాథ
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్॥

పంచాక్షరీ మంత్రము జపిస్తూ, పవిత్ర గంగాస్నానమాచరించి, వేదపఠనములతో, పంచతీర్థాల స్నానముతో మునిశ్రేష్ఠులు, జ్ఞానుల సమక్షంలో ఇంద్రునిచే నాయకునిగా నియమింపబడిన వాడా! వల్లీనాథా! మాకు చేయూత నిమ్ము.

08. శ్రీకార్తికేయ కరుణామృత పూర్ణదృష్ట్యా,
కామాదిరోగ కలుషీకృత దుష్టచిత్తమ్।
భ(సి)క్త్వా తు మా మవ కళాధర కాంతికాంత్యా,
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్॥

ఓ కార్తికేయా! కరుణా వీక్షణములతో మా రోగములను, బంధనములు, కోరికలు తీర్చి మనస్సును పవిత్రపర్చువాడా! సకల కళలకు నిధియై, కోటి సూర్య సమప్రభలతో అలరారు వల్లీనాథా! మాకు చేయూత నిమ్ము.

09. సుబ్రహ్మణ్య కరావలంబం(సుబ్రహ్మణ్యాష్టకం) పుణ్యం
యే పఠంతి ద్విజోత్తమాః।
తే సర్వే ముక్తి మాయాంతి సుబ్రహ్మణ్య ప్రసాదతః।
సుబ్రహ్మణ్య కరావలంబ(సుబ్రహ్మణ్యాష్టకం) మిదం
ప్రాత రుత్థాయ యః పఠేత్।
కోటిజన్మకృతం పాపం తత్ క్షణాదేవ నశ్యతి॥

పునర్జన్మ నెత్తినవారు ఈ స్తోత్రాన్ని పఠించిన, సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో మోక్షాన్ని పొందుతారు. ప్రాతఃకాలంలో ఈ స్తోత్రాన్ని పఠించు వారికి పూర్వజన్మలో చేసిన పాపములన్నీ పటాపంచలగును.



- - - = - - -

ఇతి శ్రీ సుబ్రహ్మణ్య అష్టకమ్ సంపూర్ణమ్

- - - = - - -



కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)